అభివృద్ధి పనులపై అలసత్వం వద్దు: ఎమ్మెల్యే



శ్రీరాంనగర్‌లో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

లింగోజిగూడ: డివిజన్ పరిధిలోని గ్రీన్ పార్క్ కాలనీ ఎఫ్‌టీఎల్ సమస్యను ఇప్పటికే కలెక్టర్‌కు వివరించామని, త్వరలో పరిష్కారం లభిస్తుందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. లింగోజిగూడ డివిజన్‌లోని గ్రీన్ పార్క్ కాలనీ రోడ్డు నం.1 నుంచి 17 వరకు రూ.92 లక్షలతో చేపట్టిన మరమ్మతులు, శ్రీరాం నగర్ కాలనీలో రూ.35 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు గురువారం కాంగ్రెస్ పార్టీ జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శంకుస్థాపన చేసిన పనులను వెంటనే ప్రారంభించాలని, అభివృద్ధి పనులపై అలసత్వం వద్దని, నాణ్యత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, జీహెచ్‌ఎంసీ ఏఈ విజయ్, నాయకులు తిలక్ రావు, ఉప్పల శ్రావణ్ గుప్తా, వరప్రసాద్‌రెడ్డి, జగన్ రెడ్డి, బాల్‌రెడ్డి, రాంచంద్ర, శివగౌడ్, వెంకట్‌రెడ్డి, జూపల్లి ప్రవీణ్‌కుమార్, ప్రవీణ్‌రెడ్డి, నరేందర్, నరేష్ పాల్గొన్నారు.

పార్కు ఉన్నా.. లేనట్టే!

- శిథిలావస్థలో చిన్నారుల ఆట వస్తువులు, బెంచీలు
- పేరుకుపోయిన చెత్తాచెదారం
- కానరాని పచ్చదనం
- నిర్వహణ కొరవడి నిరుపయోగంగా చాణిక్యపురి కాలనీ పార్కు



చెత్తాచెదారంతో నిండిన చాణిక్యపురి కాలనీ పార్కు

నాగోలు: ఉద్యోగం, వ్యాపారం, చదువులు... ఇలా నిత్యం వివిధ రకాల ఒత్తిళ్లతో సతమతమయ్యే నగర వాసులు ఉదయం, సాయంత్రం వేళల్లో పచ్చని ప్రకృతి ఒడిలో కొద్దిసేపు సేద తీరేందుకు.. ఆరోగ్య పరిరక్షణ కోసం వాకింగ్ చేసేందుకు, చిన్నారులు ఆడుకొనేందుకు కాలనీల్లో జీహెచ్‌ఎంసీ పార్కులు ఏర్పాటు చేసింది. అయితే, నిర్వహణ కొరవడటంతో ఎన్నో లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన పార్కులు నిరుపయోగంగా మారుతున్నాయి. నాగోలు డివిజన్ చాణిక్యపురి కాలనీలోని మినీ పార్కు దుస్థితే ఇందుకు నిదర్శనం.

- పార్కుపై జీహెచ్‌ఎంసీ అధికారుల పర్యవేక్షణలో లేక పోవడంతో నిర్వహణను గాలికొదిలేశారు. పార్కులోని ఆట వస్తువులు శిథిలావస్థకు చేరడంతో చిన్నారులు ఆడుకొనేందుకు వేరే కాలనీల్లోని పార్కులకు వెళ్లాల్సి వస్తోంది.
- పారిశుద్ధ్య పనుల చేపట్టకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి పార్కు అపరిశుభ్రతకు కేరాఫ్‌గా మారింది.
- బెంచీలు పాడైపోవడంతో కాలనీవాసులెవ్వరూ పార్కుకు వచ్చి కూర్చొనే పరిస్థితి లేకుండాపోయింది.
- పార్కు వద్ద సరైన రక్షణ వ్యవస్థ లేదు. గేటు తీసుకొని రాత్రి వేళ్లలో మందు బాబులు పార్కులోకి చొరబడి మద్యం తాగుతూ హల్‌చల్ చేస్తున్నారు. మద్యం మత్తులో ఘర్షణలు పడుతుండటంతో సమీపంలోని ఇళ్ల వారికి నిద్రపట్టడం లేదు.
- తాగుబోతులు ఖాళీ మద్యం సీసాలను, తినుబండారాలు తెచ్చుకున్న ప్లాస్టిక్ కవర్లను పార్కులో పడేసిపోతుండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి.
- ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు చాణిక్యపురి కాలనీలోని మినీ పార్కు నిర్వహణపై దృష్టి పెట్టాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే, పార్కు వద్ద రక్షణ చర్యలు కూడా తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



శిథిలావస్థకు చేరిన బెంచీలు



పాడైపోయిన ఆట వస్తువులు

రైతుబజార్లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) టమోటా లోకల్ 21, వంకాయ 13, బెండ 45, పచ్చిమిర్చి 45, కాకర 45, బీర 45, క్యాలీఫ్లవర్ 15, క్యాబేజీ 23, క్యారెట్ 21. దొండ 43, ఆలు 23, ఉల్లి 20, గోకర 45, దోస 23, సొర 11, పొట్ల 15, అరటి 09, చిక్కుడు 40, అర్వి 55, మునగ 65, చిలగడదుంప 60, బీట్‌రూట్ 21, కీర 23, ఫ్రెంచ్ బీన్స్ 40, కాప్సికమ్ 60. శుక్రవారం 9 గంటల వరకు మాత్రమే ఈ ధరలు అమలులో ఉంటాయి.

'కూచిపూడి'లో బేబి శాన్విశ్రీకి జాతీయ అవార్డు



వనస్థలిపురం: ఇండియన్ ఆర్ట్ అండ్ కల్చర్, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్‌ల ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన 10వ నేషనల్ డ్యాన్స్ కాంపిటీషన్‌లో కూచిపూడి నృత్యంలో వనస్థలిపురంలోని ఎస్‌కేఎస్ కళాక్షేత్రం డ్యాన్స్ అండ్ మ్యూజిక్ స్కూల్ విద్యార్థి చిన్నారి శాన్విశ్రీ ఉత్తమ ప్రతిభ కనబర్చి 2వ బహుమతి సాధించింది. 2500 మంది పాల్గొన్న ఈ పోటీల్లో శాన్విశ్రీ 2వ బహుమతిని సాధించడంపై నాట్య గురువులు డాక్టర్ మనోజ్ఞ, డా.కృష్ణకుమారి, డా.వేదాంతం రాధేశ్యాం, డా.పసుమర్తి శేషుబాబు ఆనందం వ్యక్తం చేశారు. అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో శాన్విశ్రీ 2వ తరగతి చదువుతోందని తల్లిదండ్రులు డా.మనోజ్ఞ, రామకృష్ణ తెలిపారు.

ఏరియా ఆసుపత్రిలో అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న లక్ష్మీప్రసన్న తదితరులు

వనస్థలిపురం: జ్ఞాన సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి వద్ద రోగులు, వారి సహాయకులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మీప్రసన్న, నాయకులు పోచంపల్లి గిరిధర్, సాయికుమార్, సూర్యవంశీ, భరత్ గురుజీ, విజయలక్ష్మి, విరియన్‌బాబు, బండారు గోవర్ధన్, వెంకట్ పాల్గొన్నారు.

అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్: దేశంలోని పేదల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, ఆయా పథకాలను అర్హులైన వారందరికీ అందిస్తామని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. గురువారం డివిజన్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ యువజన సంఘం వద్ద కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. కోవిడ్ కాలం నుంచి ప్రతి పేద కుటుంబానికి ప్రధాని నరేంద్రమోదీ ఉచితంగా బియ్యం అందిస్తున్నారని, ప్రతి ఒక్కరికీ ఉచితంగా కోవిడ్ వ్యాక్సిన్ ఇప్పించారని తెలిపారు. రైతుల కోసం కిసాన్ యోజన, మహిళలకు నారీ శక్తి, వ్యాపార అభివృద్ధికి స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, బేటీ పడావో- బేటీ బచావో, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, వికాస్ యోజన లాంటి పథకాలను తీసుకొచ్చారన్నారు. ఆయా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రంగారావు, నాయకులు బండారి భాస్కర్, అప్పారావు, గోవిందాచారి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహనకే 'వికసిత్ భారత్'



ప్రభుత్వ పథకాల కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న సహదేవ్ యాదవ్

సైదాబాద్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై అందరికీ సంపూర్ణ అవగాహన కల్పించి, లబ్ధి చేకూర్చేందుకే వికసిత్ భారత్ యాత్ర నిర్వహిస్తున్నారని కుర్మగూడ మాజీ కార్పొరేటర్ కె.సహదేవ్‌యాదవ్ అన్నారు. గురువారం వికసిత్ భారత్ యాత్ర వాహనం కుర్మగూడకు చేరుకుంది. వాహనానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక తెరపై కేంద్ర ప్రభుత్వ పథకాల వివరాలను ప్రదర్శించారు. కుర్మగూడలో ఏర్పాటు చేసిన శిబిరం వద్ద ప్రజలకు పలు కేంద్ర ప్రభుత్వ పథకాల దరఖాస్తులు అందజేశారు. ఆయుష్మాన్ భారత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాల వివరాలతో ముద్రించిన కేలండర్‌ను సహదేవ్‌యాదవ్ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా చార్మినార్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ బిపిన్‌కుమార్ మౌర్య, ఇన్‌చార్జ్ బ్యాంక్ మేనేజర్ స్రవంతి, బీజేపీ నాయకులు బండ వెంకట్‌రెడ్డి, వికాస్, నాగరాజు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రధాన మంత్రి లక్ష్యం



సదస్సులో మాట్లాడుతున్న కరుణగోపాల్

నాగోలు: మహిళలకు సాధికారత కల్పించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని బీజేపీ జాతీయ ఇన్‌చార్జి మహిళా పాలసీ, పరిశోధన నిర్వాహకురాలు కరుణగోపాల్ అన్నారు. కోవే సంస్థ ఆధ్వర్యంలో గురువారం నాగోలు బండ్లగూడలోని ఓ ఫంక్షన్ హాల్ మహిళలకు ప్రభుత్వ పథకాలపై స్కిల్ డెవలప్‌మెంట్(ఏసీఈ మహిళ) పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరుణ గోపాల్ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా భారతదేశంలో జీడీపీలో 5వ స్థానంలో ఉందని, మహిళలందరూ ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్‌లో రాణిస్తే 27వ చేరుకుంటామని తెలిపారు. అందుకోసం దేశ వ్యాప్తంగా మహిళల అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు రూపొందిస్తున్నారని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో 10 వేల మంది స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందించే రుణ సాయంను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కోవే సంస్థ తెలంగాణ ఛాప్టర్ అధ్యక్షురాలు, ఎంఎస్‌ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ సుమతి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కాలంశెట్టి లయ, శ్యామల, వీణ, సుజాత, సాయి సుధతో పాటు ఈ అవగహన సదస్సు వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



బస్తీ చలో కార్యక్రమంలో కరపత్రాలు పంచుతున్న కార్పొరేటర్ ప్రేమ్, బీజేపీ నాయకులు

చైతన్యపురి: ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు దాసరి జయప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బస్తీ చలో కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. త్యాగరాజ నగర్ కాలనీలో బూత్ సభ్యులతో స్వచ్ఛ భారత్ నిర్వహించిన అనంతరం పలు కాలనీలో మోదీ పథకాలపై ఇంటింటికి కరపత్రాలు పంచిపెట్టారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం తీసుకొచ్చిన పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో చలో అభియాన్ కన్వీనర్ ఏనుగు శ్రీధర్‌రెడ్డి, కో-కన్వీనర్ బొమ్మరాజు సందీప్, స్థానిక బీజేపీ నాయకులు ఓంకార్, మధుసూదన్, సుబ్బారెడ్డి, శ్రీనివాస్, ధనరాజ్, వెంకట్‌రెడ్డి, రత్నం, సిరిరెడ్డి, జయ, పద్మజ, శరత్, వినయ్ పాల్గొన్నారు.

కులగణనకు చట్టబద్ధత కల్పించాలి

కాచిగూడ: అసెంబ్లీ సమావేశాల్లో కులగణనపై గవర్నర్ చేసిన ప్రసంగంలో అనేక అనుమానాలు ఉన్నాయని, కులగణనకు చట్టబద్ధత తీసుకురావాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, యూనైటెడ్ ఫూలే ఫ్రంట్ కో కన్వీనర్ ఆర్.వి.మహేందర్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం నారాయణగూడలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టనున్న కులగణన విషయంలో స్పష్టతను తీసుకువచ్చి ప్రజల్లో ఉన్న ఆందోళనను తొలగించాలని అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పూలే దంపతుల విగ్రహం ఏర్పాటు చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాజకీయాలకతీతంగా పూలే విగ్రహం ఏర్పాటుకు బీసీలందరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

నేడు ఓల్డ్ గాయత్రినగర్‌లో వైద్య శిబిరం

మీర్‌పేట: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మీర్‌పేట కార్పొరేషన్‌లోని ఓల్డ్ గాయత్రినగర్ శ్రీ శారదా లక్ష్మీనర్సింహా స్వామి దేవాలయ ఆవరణలో ఓజోన్, నేత్రాలయ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ సభ్యుడు వంటేరు నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు అందజేస్తారని, అవకాశాన్ని పరిసర ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సైబర్ మోసాలపై అప్రమత్తం

- సీఐ కాశీ విశ్వనాథ్



పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసు సిబ్బంది

మీర్‌పేట: సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మీర్‌పేట సీఐ కాశీ విశ్వనాథ్ విద్యార్థులకు సూచించారు. మీర్‌పేట నారాయణ ఐఐటీ ఒలింపియాడ్ పాఠశాలలో గురువారం సైబర్ క్రైమ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సెల్‌ఫోన్ ఉపయోగించే విధానం, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్, క్రిప్టోకరెన్సీ, మనీ యాప్‌ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదే విధంగా సోషల్ మీడియా ఖాతాలలో వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వరాదని తెలిపారు. ఏజీఎం రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ బాబ్జీ, అనిల్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

సుల్తాన్‌బజార్: గోవును రాష్ట్ర మాతగా ప్రకటించాలని బజరంగ్‌సేనా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణను చేపడుతున్నామని సేనా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌ఆర్.లక్ష్మణ్‌రావు అన్నారు. గురువారం రాష్ట్రంలోని వివిధ జిల్లాలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హిందువులకు ఎంతో పవిత్రమైన గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించాలని ఇప్పటికే ఉద్యమం చేపట్టామన్నారు. ఈ క్రమంలో అన్ని ఆధ్యాత్మిక కేంద్రాల్లో కోటి సంతకాల సేకరణ చేపట్టిన అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేస్తామన్నారు. ప్రజల అభీష్టాన్ని ప్రభుత్వాలు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సేనా రాష్ట్ర కార్యదర్శి సూర్యశుక్లా, సత్యనారాయణరెడిడ, ఆంజనేయులు, కృష్ణాయాదవ్, కాశి విశ్వనాథ్, అశోక్‌కుమార్, రాజేశ్వర్, రాజారామ్ పాల్గొన్నారు.



సంతకాల సేకరణలో పాల్గొన్న బజరంగ్‌సేనా ప్రతినిధులు

క్యారమ్ చాంపియన్‌కు సన్మానం



ఆదిత్యను సన్మానిస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి తదితరులు

దిల్‌సుఖ్‌నగర్: రామకృష్ణా పురం డివిజన్‌లోని అల్కాపురి భవన్‌లో ఎస్‌ఆర్ మీడియా వర్క్స్ ఆధ్వర్యంలో 12వ జాతీయ స్థాయి ఓపెన్ క్యారమ్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో భాగంగా నేషనల్ చాంపియన్ కె. శ్రీనివాస్‌తో జరిగిన పోటీలో తెలంగాణ రాష్ట్ర క్యారమ్ చాంపియన్ ఎస్.ఆదిత్య విజయం సాధించారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఆదిత్యను అభినందించారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో నాగోల్ సుధాకర్ చారి, భరద్వాజ, రామచంద్రారెడ్డి, రాజగోపాల్, వినయ్, విజయ్, వంగాల శ్రీకాంత్ రెడ్డి, పగిళ్ల పురుషోత్తం, విప్లవ్, సంతోష్ పాల్గొన్నారు.

రోడ్లపై ఆక్రమణలను తొలగించాలి



జెడ్పీ రోడ్డులో ఫుట్‌పాత్ ఆక్రమణలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుజాతనాయక్

హస్తినాపురం: ఆక్రమణలను టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రోత్సహించరాదని, ఆక్రమణల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగితే వెంటనే వాటిని తొలగించాల్సిన అవసరం ఉందని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. జిల్లా పరిషత్ రోడ్డులో రహదారిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు, షెడ్డులను వివిధ కాలనీల ప్రతినిధులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుజాతానాయక్ మాట్లాడుతూ, డివిజన్ రోడ్డుపై ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుని షెడ్లు వేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. రోడ్డును ఆక్రమించుకోవడం వల్ల తరుచూ జిల్లా పరిషత్ రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా తగిన చర్యలు తీసుకుని ఆక్రమణలను తొలగిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మమత, మల్లేశ్‌గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి సమష్టి కృషి



ఆర్టీసీ సిబ్బందిని సత్కరిస్తున్న ఈడీ పురుషోత్తం తదితరులు

చైతన్యపురి: సంస్థ అభివృద్ధికి సిబ్బంది అంతా సమష్టిగా కృషి చేయాలని ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఈడీ పురుషోత్తం కోరారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్-2 డిపోలో గురువారం జరిగిన త్రైమాసిక చక్ర పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డుకు ఎంపికైన సిబ్బందిని ఆయన అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకాన్ని విజయవంతం చేసినందుకు అభినందించారు. అలాగే రానున్న మేడారం జాతరకు బస్‌ల నిర్వహణను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీధర్, డిప్యూటీ ఆర్‌ఎం రాజు , పలువురు డిపో మేనేజర్లు, సూపర్‌వైజర్లు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి



మల్లాపూర్: ఆటో డ్రైవర్లకు జీవన భృతి కింద నెలకు రూ.15 వేలు ఇవ్వాలని కోరుతూ గురువారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలంగాణ ఆటో మోటార్స్, డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య వినతి పత్రం అందజేశారు. ఈఎస్‌ఐతో కూడిన ఆటో మోటార్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు ఓలా, ఉబర్, ర్యాపిడో లను నిషేధించాలని మంత్రిని కోరారు. ప్రభుత్వమే ఒక యాప్‌ను తయారు చేసి ఆటో డ్రైవర్లకు అందజేయాలని, కొత్త ఆటోలకు పర్మిట్లు ఇచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్, ఆటో యూనియన్ నాయకులు నిరంజన్, రామకృష్ణ, దాసు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకట్ ప్రసాద్



వెంకట్ ప్రసాద్‌కు నియామకపత్రం అందజేస్తున్న నర్సింహారెడ్డి

నాగోలు: కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా చంపాపేటకు చెందిన రుద్రగౌని వెంకట్ ప్రసాద్‌ను నియమించారు. టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి గురువారం వెంకట్ ప్రసాద్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



కాస్మోపాలిటన్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి హెచ్చరించారు. డివిజన్ పరిధి కాస్మోపాలిటన్ కాలనీ, విఠల్ ఎన్‌క్లేవ్, శ్రీరామ్‌నగర్‌కాలనీ మిగిలిపోయిన సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఎన్నికల్లో కాలనీవాసులకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నామన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కారం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాలనీలవాసులు పోచబోయిన జగదీష్‌యాదవ్, భూపాల్‌రెడ్డి, కొప్పుల ఉపేందర్‌రెడ్డి, గంజి సత్తయ్య, ఖాసీమ్, శ్రీనివాసరావు, రమేష్, శంకర్, రాజయ్య పాల్గొన్నారు.

విధులపై నిర్లక్ష్యం చేస్తే సహించం



పారిశుద్ధ్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: విధుల నిర్వహణపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని బీఎన్‌రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సర్కిల్ శానిటేషన్ సిబ్బందిని హెచ్చరించారు. గురువారం ఆయన పలు కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కాలనీల్లో పాదయాత్ర చేసి పడకేసిన పారిశుద్ధ్యం, తరలింపునకు నోచుకోని చెత్తకుప్పల సమస్యను పరిశీలించారు. వెంటనే శానిటేషన్ సిబ్బందిని కాలనీకి రప్పించిన ఆయన తక్షణం సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్కిల్ శానిటేషన్ సిబ్బంది అజీమ్ ఉద్దీన్, బాలకృష్ణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.